# బతుకమ్మా.. వెళ్లి రావమ్మా..



కొత్తగూడెంలో బతుకమ్మ వేడుక

## జిల్లావ్యాప్తంగా 'సద్దుల' సంబురాలు

తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ ఊరూరా సందడి తెచ్చింది. పండుగ సంబురాన్ని అంబరాన్నంటేలా చేసింది. సప్తవర్ణాలు పులుముకున్న తీరొక్క పూలను సేకరించిన మహిళలు.. ఆకర్షణీయంగా రంగులద్దడంతో మరింత శోభను సంతరించుకున్నది. సద్దుల బతుకమ్మ పండుగకు పుట్టింటికి చేరిన ఆడబిడ్డలు రంగుల పూలను వరుసగా పేర్చి శిఖరంలా అందంగా ముస్తాబు చేశారు. పైన గౌరమ్మను ప్రతిష్ఠించి మదినిండా తలుస్తూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మకు పూజలు చేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆదివారం సాయంత్రం బతుకమ్మలను తలపై పెట్టుకొని చెరువులు, కాల్వలు, కుంటల వద్దకు పయనమయ్యారు.

– నెట్‌వర్క్



టేకులపల్లిలో..







బోనమెత్తిన మహిళలు



అశ్వారావుపేట రూరల్‌లో..



భద్రాచలం పట్టణంలో..



కొత్తగూడెంలో బతుకమ్మ ఎత్తిన మహిళలు



కొత్తగూడెం టౌన్‌లో..



చర్లలో..



చండ్రుగొండలో..

## చేరికల హోరు.. గులాబీ జోరు

**గులాబీ కండువాలు కప్పి ఆహ్వానించిన ప్రభుత్వ విప్ రేగా**



పార్టీలో చేరిన వారితో ప్రభుత్వ విప్ రేగా కాంతారావు

సారపాక, అక్టోబర్ 22: అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ నుంచి సుమారు 70 కుటుంబాలు తాళ్లగొమ్మూరు వేదికగా ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరాయి. ఈ సందర్భంగా రేగా కాంతారావు మాట్లాడుతూ.. పార్టీలో పనిచేసే ప్రతిఒక్కరికీ గుర్తింపు ఉంటుందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు కోసం సైనికుల్లా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఇంటింటికీ వెళ్లి బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరించాలని సూచించారు. గ్రామాల్లో బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై చర్చ జరిగేలా ప్రచారం చేయాలన్నారు.

## పకడ్బందీగా ఎన్నికల వ్యూహ రచన

**రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర**



సమావేశంలో ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

ఇల్లెందు, అక్టోబర్ 22: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు పక్కా వ్యూహంతో ముందుకు వెళ్తున్నామని బీఆర్ఎస్ ఇల్లెందు, కొత్తగూడెం నియోజకవర్గాల ఎన్నికల ఇన్‌చార్జి, రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. హైదరాబాద్‌లోని జలవిహార్‌లో ఆదివారం పార్టీ ముఖ్యనేతలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు నియోజకవర్గాలకు చెందిన పార్టీ నాయకులకు ఇప్పటికే దిశానిర్దేశం చేశామన్నారు. ప్రత్యర్థుల వ్యూహాలను తిప్పికొట్టే విధంగా వారిని సిద్ధం చేశామన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాలను కార్యకర్తల ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్తామన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు బానోత్ హరిసింగ్ నాయక్, నాదెండ్ల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## సీఎం కేసీఆర్ సభకు వేలాదిగా తరలిరావాలి

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియా నాయక్**



ఇల్లెందు రూరల్, అక్టోబర్ 22: త్వరలో ఇల్లెందు వేదికగా నిర్వహించనున్న సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభకు ప్రజలు వేలాదిగా తరలిరావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బానోత్ హరిప్రియానాయక్ పిలుపునిచ్చారు. బొజ్జాయిగూడెంలో ఆదివారం పార్టీ కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రతి గ్రామం నుంచి సీఎం సభకు జన సమీకరణ చేయాలని సూచించారు. పార్టీ మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. సీఎం కేసీఆర్ తాగు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి ప్రజల కష్టాలు తీర్చారన్నారు. సీతారామా ప్రాజెక్టు పూర్తయితే లక్షల ఎకరాలు సస్యశ్యామలమవుతాయన్నారు. కాంగ్రెస్ పార్టీ, బీజేపీని ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. సీఎం కేసీఆర్ పథకాలలను కాపీ కొట్టి కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ స్కీములు ప్రకటించిందన్నారు. రాష్ట్రంలో మళ్లీ అధికాంరలోకి వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఓటర్లందరూ ఓటు వేసేలా ప్రభావితులను చేయాలన్నారు. ఎన్నికల్లో గెలిచి ఇల్లెందు సీటును సీఎం కేసీఆర్‌కు ఇస్తానని ప్రకటించారు. ఆమె వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, వైస్ చైర్మన్ బండారి శ్రీను, డీసీసీబీ డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు శీలం రమేశ్, ఖమ్మంపాటి రేణుక, నాయకులు ఘాజీ, దాస్యం ప్రమోద్‌కుమార్, కుంజా కృష్ణ, సర్పంచులు సూర్ణపాక రామయ్య, తాటి మౌనిక, తిరుపతి, అంబాలి, ఎంపీటీసీలు పూనెం లింగమ్మ, శాంతమ్మ, శిరోమణి ఉన్నారు.

## బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

**ఎమ్మెల్సీ, పార్టీ భద్రాచలం ఎన్నికల ఇన్‌చార్జి తాతా మధుసూదన్**



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ మధు, చిత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి వెంకట్రావు

వెంకటాపురం (నూగూరు), అక్టోబర్ 22: బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ అన్నారు. శుక్రవారం ఆయన బీఆర్ఎస్ భద్రాచలం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావుతో కలిసి ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడారు. బీఆర్ఎ గెలిస్తేనే ఏజెన్సీ అభివృద్ధికి ఆస్కారం ఉంటుందన్నారు. కార్యకర్తలు సైనికుల్లా పని చేసి వెంకట్రావును ఎన్నికల్లో గెలిపించాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ.. ఒక్క సారి అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో ముందంజలో నిలుపుతానన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంపా రాంబాబు, నాయకులు గుడవర్తి నర్సింహమూర్తి, మానెం రామకృష్ణ, పిల్లారశెట్టి మురళి, వేల్పూరు లక్ష్మీనారాయణ, చిడెం రవికుమార్, ముడుంబా శ్రీను, నవాబ్, గద్దం వివేక్, చింతల శ్రీను, సర్పంచ్‌లు ఆదిలక్ష్మి, పూనెంశ్రీదేవి, సమ్మయ్య, వెంకటాపురం ఉప సర్పంచ్ ధనలక్ష్మి పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలిపించండి.. అభివృద్ధికి బాటలు వేస్తా..

**బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్‌రాజు**

మధిర టౌన్, అక్టోబర్ 22: అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఆశీర్వించి గెలిపిస్తే మధిర నియోజకవర్గంలో అభివృద్ధికి బాటలు వేస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి లింగాల కమల్ రాజు కోరారు. ఆదివారం ఆయన మధిర పట్టణంలో నాయకులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. దుకాణ సముదాయాల వద్దకు వెళ్లి యజమానులను ఓట్లు అభ్యర్థించారు. గత ఎన్నికల్లో ఓటమి పాలైనా ప్రజల మధ్యలోనే ఉన్నాన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి కోట్లాది రూపాయలు నిధులు రాబట్టానన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టానని గుర్తుచేశారు. ప్రచారంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు కనుమూరి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



## రౌద్ర రూపిణి.. దుష్ట సంహారిణి వీరలక్ష్మీ జయము.. జయము !

భద్రాచలం, అక్టోబర్ 22: భద్రాచలంలోని శ్రీసీతారామచంద్రస్వామి ఆలయ సన్నిధిలో నిర్వహించిన దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా ఆదివారం అమ్మవారు వీరలక్ష్మి అలంకరణలో దర్శనమిచ్చారు. అర్చకులు తెల్లవారుజామున అమ్మవారికి పంచామృతాలు, నారికేళ జలాలు, తొమ్మిది రకాల పండ్ల రసాలతో అభిషేకం చేశారు. చిత్రకూట మండపంలో శ్రీరామాయణ హవనం చేపట్టారు. భక్తులతో కలిసి సామూహిక రామాయణ పారాయణం చేశారు.